శ్రీ సచ్చిదానంద సద్గురు శ్రీ సాయినాథ్ మహరాజ్ కీ జై
సద్గురు శ్రీ సాయినాథుని శరత్ బాబూజీ కీ జై

# బాబా ఉండగా భయమేల

# WHY FEAR - I AM HERE - SAIBABA

Characters:

1. ఆదెంబరేశ్వర రావు (short గా Adam)
2. Sreenivas (Sreenu) - Saibaba devotee)
3. సత్యం - co-employee
4. నిత్యానందం (నిత్యం) - co-employee
5. Mishra - senior manager
6. Sunder - Program manager
7. Kanchu Kamesam - employee
8. Sekhar - Seenu's friend

సీన్ - 1.

ఆ రోజు ఉగాది. అయినా సత్యం, నిత్యం కరెక్ట్ time కి office లో పని చేసుకుంటూ ఉంటారు. Adam రెండు గంటలు లేటుగా వస్తాడు.

Adam : Hi Guys! Happy Ugadi to both of you!

నిత్యం : విరోధి నామ సంవత్సర శుభాకాంక్షలు ఆదెంబరేశ్వర రావు గారు.

Adam (సత్యంతో) : ఏంటి విరోధి అని నన్ను అంటున్నాడు. కొంపదీసి తగవు పెట్టుకుంటాడా!

సత్యం : తప్పు కాదు, తెలుగులో Ugadi wishes చెప్పాడు. మీరింకా తెలుగు వాడివి అని అనుకుంటున్నాడు పాపం.

Adam : ఓ! అదా విషయం. ok. ok. చూడు నిత్యానందం, అలా అచ్చమైన తెలుగులో చెప్పావు సరే! దానితో పాటు స్వచ్ఛమైన ఉగాది పచ్చడి కూడా పెడితే బాగుంటుంది కదా ముచ్చటగా!

నిత్యం: పెళ్ళి కాని తరువాత, ముందు వారికి ఇత్తడి అన్నట్లుగా ఉంది.

Adam: అబ్బా! నిత్యానందం! నీ పేరులో ఆనందం ఉంది కాని, నీలో లేదోయ్.
నీకు ఆనందం తక్కువ, ఆరాటం ఎక్కువ. ఇంతకీ ఇప్పుడేమయిందని
అలా అన్నావు?

నిత్యం: నీకు కూడా ఆర్భాటం ఎక్కువ, ఆలోచన తక్కువ. ఒక్కసారి చుట్టూ చూడు
నీకే అర్థమవుతుంది.

(Adam office అంతా ఒకసారి నిశితంగా చూసి)

Adam: నిజమేంది నిత్యం, మన office నిత్యం ఇలానే ఉండేది. ఈ ఏడు... ఈ కొత్త
సంవత్సరంలో కొత్తగా రెండు విచిత్రాలు కనబడుతున్నాయి.

సత్యం: రెండా? ఏంటవి?

Adam: ఒకటి- మీరిద్దరూ time కి office కి రావటం! అది కూడా
పండగ పూట! 😊
రెండు.. వచ్చినప్పటి నుంచీ పని చేస్తూ మరీ కనబడటం. ఇది మరీ విడ్డూరం.
అదీ చూశావా నిత్యం ఎలా చెప్పేస్తున్నానో!
అరే! ఇంతకీ మన రాజు ఏడి? వాడు time కి వస్తాడు కదా! ఇంకా రాలేదా?

సత్యం: time కి రావటం కాదు. తన time బాగాలేక .. ఇంక రాడు.

Adam: కైనా! what happened?

సత్యం: మొన్న జరిగిన layoffs ఫలితంగా, నిన్న మనవాడికి ఉద్వాసన పలికారు.

Adam: అరెరె! very sad! very bad!

సత్యం: sad, bad కాదు, ఇది మన mad వాళ్ళకి పని అంటున్నారు.
ఇలా late గా వస్తున్నావంటే, ఈ year first day, నీ job కి last day అవుతుంది.

నిత్యం: ఇలాంటి Hot పరిస్థితులలో
నువ్విలా late గా రావడం
మన నీ Fate బాగాలేక
మన మేనేజరు చాటుగా చూస్తే,
budget లో లోటు ఉందని చెప్పి,
project లో నీ చోటు తీసేసే ప్రమాదం ఉందని
కొంచెం ఘాటుగా, నా మాటగా, ప్రేమతో పాటుగా చెప్తున్నా విను.

Adam: అబ్బ! నీ ప్రాస విని విని వచ్చేట్టుంది చెవిపోటు
ఇంకా వింటే వస్తుందేమో నాకు గుండెపోటు.

నిత్యం: అరె! చూశారా! నాతో ఉండి మీకు కూడా వస్తోంది కవిత్వం!

సత్యం: దాన్ని కవిత్వం అనరు, కపిత్వం అంటారు. అయినా మీకు తెలుసుగా, తనకు కంగారెక్కువైతే కవిత్వం వస్తుందని. చెప్పినా problem వస్తుందేమో అని చెప్తున్నారు.

Adam: నాకు ~~pro~~ ప్రాబ్లమా? No way! మన PM ఒట్టి పిచ్చి మాలోకానికి. మనం ఎంత చెప్తే అంత. నేను లేకుంటే ~~project~~ ప్రాజెక్ట్ ఏదంటాడు. సరేగాని వచ్చి చాలా సేపయింది, ముందు కాఫీ తాగుదాం పద.

సత్యం: సరే పద. మనకు వేరే పని ఏముంది? ఇంతకీ అసలు వచ్చిన పని అయిందా? అదే login అవటం.

Adam: అరె! మాటల్లో పడి, అసలు పని మరిచిపోయా!

(మొదట login fail అవుతుంది. భయంగా వారిద్దరి వైపు ~~[illegible]~~ చూసి, login fail అయ్యిందంటూ, అంటాడు)

సత్యం: ఏంటి login fail అయిందా?

నిత్యం: అయ్యో fail అయిందా? అయిపోయింది అంతా అయిపోయింది. very sorry Adam! ఇలాంటప్పుడే సంధ్యావందనం రాము చేసుకోవాలి.

సత్యం: ఏ రాయి ?

నిత్యం: ఏంటి రాయి అయితే ఒంట్లేవు. అంతేగా!

Adam: మీరు tension పడి, నన్ను tension పెట్టొద్దు. ఊ.

(మళ్ళీ try చేస్తాడు. ఈ సారి successfulగా login అవుతాడు.)

Adam: హమ్మయ్య! అని, వెనువెంటనే, నేను చెప్పితే, ~~నన్న~~ నాకు problem లేదు. నన్ను తీసేదెవరు? అంత ధైర్యం ఎవరికుంది (అంటూ kerchief తో చెమటలు తుడుచుకుంటాడు).

(ముస్సరగా కాఫీ తాగడానికి వెళుతూ...)

Adam: ఓ... ఇంకేంటి విశేషాలు? మన షేర్లెలా ఉన్నాయి?

సత్యం: ఇప్పుడు market లో షేర్లు కాదు, project లో మన పేర్లు ఉన్నాయో లేవో చూడాలి.

నిత్యం: మీకేంటి sir. మీరు Full time. మా గొడవ ఎవరికి చెప్పుకోవాలి. ఏ నిముషం ఎలాంటి చేదువార్త వినాల్సి వస్తుందో అని భయంగా ఉంది.

... (శీను ప్రవేశం) ...

శీను: Hello నిత్యంగారు! ఏంటి భయం అంటున్నారు? అందరినీ మీ కవితలతో భయపెట్టే మీరు, భయపడటమేమిటి?

సత్యం: correctగా చెప్పావు శీను. First, Happy Ugadi to you.

(శీను అందరికీ wish ~~chestad~~ చేస్తాడు).

Adam: ఏంటి సార్! మీ team లో కోత బాగానే ఉండొచ్చు అంటున్నారు. ఇంతకీ మీ place పదిలమేనా?

శీను: ఏమో సార్! తెలీదు. ప్రస్తుతానికి team లో 40% staff ని తీసేయొచ్చని విన్నాను. దాదాపు contractors అందరినీ తీసేయొచ్చంటున్నారు. చూద్దాం.

నిత్యం : చూద్దాం శీను. అట్లయితే నిన్ను కూడా తీసేయచ్చు కదా. అసలు ఈ విషయం తెలిసి కూడా, అసలేమీ విషయం కానట్లు, ఇంత తేలికగా ఎలా తీసుకోగలుగుతున్నావు? నాలో job పోతుందేమోనన్న భయమే లేదు

శీను : చూడు నిత్యం! "Why fear, I am here", అన్నారు సాయిబాబా. బాబా ఉండగా ఈ భయమేల! చెప్పు. బాబా తన భక్తుల నెప్పుడూ తల్లిలా కంటికి రెప్పలా కాపాడుతుంటారు. అనుక్షణం సాయి రక్షణ, అను నిత్యం సాయి అనుగ్రహం, ప్రతి సాయి భక్తుని అనుభవం. అదే నా అనుభవం కూడా.

నిత్యం : ఉందంటావా ఎల్లప్పుడూ సాయి అభయం
ఉండదంటావా ఎన్నడూ సాయిభక్తునిలో భయం!!

Adam : నీ కొంగులలో చేయకు ఇంకా గాయం
నేనొక రోజు నిన్ను ఖూనీ చేయటం
తప్పదిక ~~నిన్ను చేసేటందుకు~~ ఖాయం!!

(అందరూ నవ్వుతారు ... నిత్యం మాత్రం Adam వైపు కోపంగా చూస్తుంది)

శీను : ఇంతకీ మీ team situation ఏంటి? అంతా ~~safe~~ సేఫే కదా?

Adam : We have no problem. తెలుసుకదా మా project live. అందులో నేను లేకపోతే ఎలా? U... How?

సత్యం : అంత లేదులే గాని, మొన్ననే మా manager Mark, పని సరిగా చేయని వాళ్ళది, పని లేని వాళ్ళది list తయారు చేయమన్నాడట, వాళ్ళందరికీ oosting ఆర్డర్స్ ఇస్తానని చెప్పాడట.

నిత్యం : ఔనా! (ఉలిక్కిపడుతూ) అలా అన్నారా? మరిప్పుడు మన సంగతేమిటి?

సత్యం : గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు, నీ పక్కనుంటే మేము పోయేట్లున్నాం.

Adam: ఆ Mark ఎలా అంటే మనకేంటి? మనకు మన PM ఉన్నారు కదా! పోతే పోతే ఆ ~~Hm~~ లింగంగాడు పోతాడేమో?

సత్యం: ఓ ఎవరేంటి? ఆ Linux లింగమా? వాడికి ~~....~~ అసలే మంచి programmer అని పేరు.

Adam: వాడి మొహం. వాడికంత సీను ఎక్కడిది?

సత్యం: అదేంటి అలా అంటావ్? వాడు కోడ్ కత్తిలా రాస్తాడంట కదా?

Adam: సత్యం కాదూ! కత్తిలా కాదు, వాడసలు కోడింగ్ బొత్తిగా రాదు. పోయిన project లో ఆ బాసుగాడు వ్రాసిన కోడ్ లో అంతా బగ్స్..

సత్యం: మరి మీటింగ్ లలో ఇంగ్లీష్ దంచేస్తాడంట కదా?

Adam: ఇంగ్లీషా!.. No.. no.. No. You know one thing.. మొన్న meeting లో ఆ Stella తో ప్రశ్నలడిగితే తెల్లమొహం పెట్టాడంట పిచ్చిది.. ఇంకోటి తెలుసా.. వాడికి మందు లేంది పొద్దు గడవదంట. ఏంటి శీను విన్నావు కదా? నీకు తెలిసే వుంటుంది వాడి భాగోతం.

శీను: మనకెందుకు Adam అన్నా? నాకు తెలిసినంతవరకు చెయ్యాల్సిన పని time కి complete చేస్తాడు.

Adam: పోవు పోవు నిన్నటిగాను చూశావు. నీ కంటికందరూ మంచి వాళ్ళలాగానే కనిపిస్తారు.

శీను: ~~Sorry~~ చూడు Adam. నువ్వు నొచ్చుకోనంటే, సాయి సచ్చరిత్రలో నేను చదివిన ఒక సంఘటన చెప్తాను. ఒకసారి ఒక భక్తుడు, ఇంకొక భక్తుని ప్రత్యక్షంగా పరోక్షంగా ఇతరుల ముందు ~~...~~ హీనంగా నిందిస్తూ ఉంటాడు. ఆ తరువాత అతడు బాబా దర్శనానికి వెళ్ళగా, అటుపక్క దూరంగా మలాన్ని తింటున్న ఒక పందిని చూపి, "నువ్వు చేసిన పని కూడా అటువంటిదే. ఇలా చేస్తే శిరిడీ దర్శనం మాత్రం నీకు ఏమి తోడ్పడుతుంది?" అన్నారు బాబా. బాబాకు ఇష్టంలేని వాటిలో పరనింద ఒకటి. అందుకే సాధ్యమైనంత వరకు

పేరులను నిందించడం మానుకున్నాను. అంతేకాకుండా మనం ఏదైనా మాట్లాడితే, ఆ మాటల వల్ల మనకు గానీ, వినేవాళ్ళకి గానీ, అక్కడ లేని మూడవ వాళ్ళకి గానీ ఏదో ఒక ఉపయోగం ఉండాలి. అప్పుడే మనం మాట్లాడిన దానికి అర్థం ఉన్నట్లు అంటారు మా గురువుగారు పూజ్యశ్రీ సాయినాథుని శరత్‌బాబూజీ గారు. అందుకే ఒకరి గురించి చెడుగా మాట్లాడటం వల్ల మనకు కలిగే లాభం ఏముంది చెప్పండి?

Adam: ఆ... (ముఖం కొంచెం ఇబ్బందిగా పెట్టి)

శీను: సరే సార్. నాకు పనుంది. మళ్ళీ కలుద్దాం. See u.

Adam: Ookie-Dookie. ~~Thanks~~

(సత్యం, నిత్యం తో). Thanks ra babu. బతికాం. వాడితోటి గనుక మాట్లాడితే పిచ్చెక్కొచ్చిన నష్టం ఏంటి? He is terrible ya..

సత్యం: అంతేలే. నిజం నిష్ఠూరంగా ఉంటుంది. ఏం చేద్దాం.

నిత్యం: సరే పదండి. ముందు ఇక్కడ నుంచి కదలండి. ప్రస్తుతం ఏదో ఒక పని చేస్తూ కనబడటం చాలా important.

Adam: నా పేరు నిత్యానందం కాదు, నిత్యభయం అని ఉండాల్సింది.

(కంచు కామేశం Enter అవుతాడు)

కంచు కామేశం: Hi guys! How are you?
How are you Adamsaseshana Rao?

Adam: How many times shall I tell you. Call me Adam. Adam.

కామేశం: Ohh! Ok Adam. ఆ.. Adam, నువ్వు work చేస్తున్న module complete అయ్యిందా?

Adam: ~~A~~ మాడ్యూలా? ముల్లు గడ్డలా? Don't ask me that stuff and all. I am very busy right now.

కామేశం: Common Adam. ముందు పని Finish చేస్తే గాని, నేను furtherగా proceed కాలేను.

Adam: అది నేనెందుకు చెయ్యాలి, అవసరమైతే నువ్వు చేసుకో. నాకేం పని లేదనుకున్నావా? ప్రతి వాడి పని నేనే చెయ్యాలా...

కామేశం: (కోపంగా) హలో! అది నీ పనే! పోయిన meetingలో అనుకున్న ప్రకారం ఈ పాటికి నువ్వు deliver చేసుండాలి.

Adam: meetingలో సవాలక్ష అనుకుంటాం. అన్నీ అనుకున్నట్టు జరుగుతాయా ఏంటి? మీ అందరికీ ఈజీ tasks ఇస్తారు. నాలాగా కష్టమైన tasks చేసుంటే తెలుస్తుంది.

కామేశం: సరే! ఇప్పుడింతకీ ఏమంటావ్?

Adam: ఆ... రేపు పని చూసుకుంటాను.

కామేశం: చూస్తుంటా... ok. bye guys.

సత్యం: ఏంటి బాసూ వాడితో అలా మాట్లాడావు. వాళ్ళు మన PMకి report చేస్తే...

Adam: చెప్పాడు. మన పిచ్చి మాలోకానికి మనం ఎంత చెబితే అంత. వాడి మాట వింటాడా, నా మాట వింటాడా?

సత్యం: నువ్వంటే అభిమానం ఉంది కదా, ఆ లెవెల్లో పడిపోతాడేంటి

Adam: మనం రోజూ రాత్రి 9,10 గంటలవరకు పని చేస్తున్నట్టు build up ఇస్తాం కదా!

సత్యం: అందుకా బాసూ నువ్వు రోజూ లేటుగా వెళ్ళేది.

Adam: వాడికి ఇంకో weakness కూడా ఉంది. వాడిని పొగుడుతూ ఉన్నారంటే చాలు, ఒళ్ళు తెలీదు వెధవకి. మనం పిలవాలి (బాస్) type అనుకో..

సత్యం: వాడి పక్కనపెట్టావుగా, వాడిని మాలోకం నుండి దీ లోకంలో ఉంచావన్నమాట.

(Adam తన mail box లో, Manager Mishra నుండి mail రావడం చూసి కొంచెం కంగారు పడతాడు. mail లో తన cabin కి రమ్మని ఉంటుంది.)

Adam: పిలిచి, మన mishra ~~నన్ను~~ నన్ను cabin కి రమ్మంటున్నాడు. ఈ రోజు ఏంటి కదా, special గా wish చేయడానికి రమ్మన్నాడేమో?

సత్యం: ~~special గా wish చేయడానికి రమ్మన్నాడు, అది~~ correct కాదు. అంటే ఏదో ఉంటుంది.

(Adam manager ని కలవడానికి వెళ్తాడు)

నిత్యం: ఏం సత్యం.., నిజంగానే wish చేయడానికి రమ్మనుంటాడంటావా?

సత్యం: నిత్యా! మళ్లీ అడుక్కో. ఏదో దాని కోసం పిలుచుంటాడు.

నిత్యం: అంతే! అంతే!

(Adam కంగారుగా తిరిగి వస్తాడు)

Adam: కొంప మునిగింది. పొద్దున్నే ఎవరి ముఖం చూసానో ఏమో?

నిత్యం: ఇంకెవరిది? నీది!

సత్యం: అసలేం జరిగిందో చెప్పు Adam.

Adam: క్లయింట్ కి మన పని నచ్చలేదంట, నన్ను పిలిచి మందలించాడు. వెళ్లి direct గా senior manager కి complaint చేసాడు. Already past లో 2-3 complaints వచ్చాయి, ~~ఈసారి~~ ఇంకా సమయం లో మళ్ళీ module deliver చేయకపోతే rate cut చేస్తానన్నాడు, చెప్పేదేం లేదు.

సత్యం: నువ్వు ఏదో కథ చెప్పి manage చేస్తావుగా.. ఏమైంది.

Adam: manage చేయడానికి try చేశా.. ఈ సారి అది damage అయింది.

సత్యం: నువ్వు అనవసరంగా ఆ కాపీకంలో ఇరుక్కున్నావు. ఇంట్లో నా కొలీగ్ కి కాల్ చేస్తావా?

Adam: అర్థమైంది. Thanks. Time కి సర్దుకొనివ్వు. మన manager ఏదో రకంగా manage చేస్తాడేమో call చేసి చూస్తాను.

సత్యం: నువ్వు నాకు మాత్రం ఏదో చేస్తావు.

(Adam Program manager Sundaram కి call చేస్తాడు.)

Adam: Hello! Hi Sundaram! బాగున్నారా? Wish you Happy Ugadi!

సుందరం: Thank you. Same to you Adam.

Adam: పెద్ద problem వచ్చింది సుందరం. last meeting లో నాకు assign చేసిన module ఇంకా deliver చేయలేదని, విదేశం manager Mishra గారికి complaint చేసివచ్చున్నారు. ఆయన నన్ను పిలిచి ఇంకా deliver చేయకపోతే Fire చేయవచ్చని warning ఇచ్చారు. అప్పటి నుంచి నాకేమి చేయాలో పాలుపోవటం లేదు. Tension

సుందరం: Oh! Shit! అంత పని జరిగిందా!

Adam: అవును. మీరే ఏదైనా చేయాలి. మిమ్మల్నే నమ్ముకున్నాను.

సుందరం: నా పరిధిలో ఉంటే నేను తప్పకుండా manage చేసుండేవాడిని. కాని matter Mishra వరకు వెళ్లింది. నీకు తెలుసు కదా! Mishra గారు అసలే ముక్కుసూటి మనిషి. అందులో అయినవంటే అందరికీ హడలే! ఏదైనా నువ్వు ఆ module complete చేయడమే బెటర్. నీలాంటి programmer కి ఇది ఎంతపని. try to complete it. Ok. Bye.

Adam: ఆ... అలాగే.. సరే... (call disconnect అవుతుంది)

Adam: ఛీ! ఈ పిచ్చివాలకం గాడు, నన్ను పిచ్చోడ్ని చేశాడు. correct time కి చేతులెత్తేశాడు. వీడిని 'కాకా' పడితే జాబ్ కి 'ఢోకా' లేదనుకున్నా గాని, ఇప్పుడు నా ఉద్యోగానికి 'టాటా' చెప్పాల్సినట్టుంది. ఇప్పుడేం చేయాలి? నాకిక దిక్కెవరు?

(శీను ప్రవేశం)

శీను: Hello Sir. lunch కి వెళ్దామని canteen కి వెళ్తున్నాను. మీరెవరైనా వస్తారేమో అని పిలవడానికి ఇటు వచ్చాను. అందరూ బిజీగా ఉన్నారు. Adam, ఏంటి tension లో ఉన్నట్టున్నావు?

సత్యం: మాటలతో పాండిత్యానికి నాళ్ల దాకా తెచ్చుకున్నారు. అసలే ఉద్యోగాలు లేక జనాలు కుయ్యో-మొర్రో అంటుంటే, ఉన్న ఉద్యోగం ఊడే దాకా తెచ్చుకున్నారు.

శీను: అయ్యో! అసలేం జరిగింది?

Adam: ఏం చెప్పమంటావు, ఆ కంపు కామేశం, Senior manager కి complaint చేశాడు. ఆయన మండిపడుతూ, 1hr లో complete చేయకపోతే fire చేస్తానని warning ఇచ్చారు.

శీను: మరి వీలైతే complete చేసేయండి.

సత్యం: అయ్యనే ఉంటే తెల్లచీరెందుకు అని! ఆ తెలివే ఉంటే ఈ తిప్పలు ఎందుకు చెప్పండి.

Adam: అబ్బా! మళ్లీ మీ హాటుపాటు మాటలతో నన్ను చంపొద్దు. అసలే tension లో కాలు చేయి ఆడట్లేదు. ఎవరైనా చెప్పు శీను నేనేమి చెయ్యాలో! ఎవర్ని పట్టుకుంటే ఈ పని అవుతుంది?

శీను: నాకు తెలిసి నిన్ను బాబానే రక్షించాలి. ఆర్తితో బాబాను అడిగుండి కాపాడమని వేడుకో. అదే నువ్విప్పుడు చేయవలసింది, చేయగలిగింది.

Adam: ఔను. శీను. correct గా చెప్పావు. బాబా! నువ్వే నన్ను కాపాడాలి. ఎలాగైనా ఈ గండం నుండి గట్టెక్కించు స్వామి!

ఔను శీను, నిజంగా బాబా చూసుకుంటారంటావా? ఇప్పుడు ఈ బాబా మాత్రం ఎలా చేస్తారు?

శీను: నీకా భయం, సందేహం అనవసరం. నా అనుభవాన్ని నీకు చెప్తాను. 4 years back, నాకు చాలా problems వచ్చాయి. Financial గా బాగా ఇబ్బందులలో ఉండటమే కాక, project కూడా ఇంకో వారంలో end అయిపోయే పరిస్థితి వచ్చింది. నేను చేయగలిగిన పని చేశాను. కానీ ఎంతప్రయత్నించినా situations ఏమీ better కాలేదు. ఏం చేయాలో తెలియక, బాగా suffer అవుతున్న time లో, ఒక సాయిభక్తుని ద్వారా Seattle లో

సాయిబాబా సత్సంగం జరుగుతుందని విని, సత్సంగానికి వెళ్ళాను. అక్కడ తోటి సాయిభక్తులు బాబాతో తమకు గల అనుభవాలను share చేసుకుంటుంటే విని, బాబాకు నమస్కారం చేసుకుని, నా బాధలన్నీ ఆయనకు నివేదించి, నన్ను కరుణించి, రక్షించమని ఆర్తితో ప్రార్థించాను. అప్పటినుండి నా సమస్యలన్నీ ఎంతో simpleగా, సునాయాసంగా, సహజంగా, బాబా అనుగ్రహంతో తీరిపోవటంతో, బాబా మీద నమ్మకం కుదిరి, regularగా బాబా మందిరానికి, సత్సంగానికి వెళుతున్నాను. End లో పోవాల్సిన నా project extend అవటమే కాదు, salary కూడా Hike అయింది. అప్పటినుంచి నా చుట్టూవున్న పరిస్థితులు చక్కబడటమే కాదు, నన్ను కూడా సరిదిద్దుతున్నారు బాబా. మా గురువుల, ఆశీర్వాదంతో, అనుగ్రహంతో నాలో సాయి పట్ల, సాయి తత్త్వం పట్ల జిజ్ఞాసను పెంచి, పెంపొందించి, తమదైన శైలిలో స్పష్టమైన సాయిపథంలో సునాయాసంగా సాగిపోయేలా చేస్తున్నారు.

ఇది నా అనుభవమే కాదు. లక్షలాది సాయిభక్తుల అనుభవం కూడా. కావున నువ్వు సంశయాలన్నింటిని వదిలి, నిశ్చింతగా ఉండు. బాబానే చూసుకుంటారు.

Adam: నీ మాటలు వింటుంటే కొంచెం ధైర్యంగా ఉంది శివ.

శివ: వీలయితే నువ్వు ఆ module ఏది చేయగలవో చూడు. నువ్వు చెయ్యలేక పోయినా పరవాలేదు, నువ్వు చెయ్యగలిగినంత వరకు చేయి.

Adam: Ok. I will try.

(Sekhar ప్రవేశం)

Sekhar: Hey! Seenu, ఇక్కడున్నావా? నీ కోసం నీ ~~room~~ building మొత్తం వెతుకుతున్నా మామ.

Seenu: Hey! Sekhar. ఉగాది శుభాకాంక్షలు.

Sekhar: Wish u the same.

Seenu: ఏంటి! ఊరికి రాలేదు మరి మన భావులు. ఇంటికి మా building లో నీకు ఏమైంది?

Sekhar: ఏ పనీ లేదు. ఈ రోజు పండగ కదా అని ఇంటికి త్వరగా ~~వెళ్ళ~~ వెళ్దామని, ~~[illegible]~~ బయలుదేరుతుంటే నా friend కలిశాడు. వాడు ఈ building లోనే work చేస్తాడు. వాడికి lift కావాలంటే, ఇక్కడ drop చేశాను. ఎలా వచ్చాను కదా, నిన్ను కూడా కలిసి, ~~ugadi wishes~~ చాలా రోజులయింది చూసి కదా, ఒకసారి కలిసి వెళ్దాం అని, ugadi wishes కూడా చెప్దామని వచ్చాను.

Seenu: ~~Ok~~ అప్పుడప్పుడు ఇలాంటి మంచి పనులు కూడా చేస్తున్నావన్నమాట. good. ఇతను, he is Satyam, Nityanandam, and he is Adam.

(everyone wish and shakehand each other)

ఆ! నువ్వు ఫలానా platform మీద ఇంతకుముందు పని చేశావు కదా.

Sekhar: Y... చేశాను. కొన్నాళ్ళ క్రితం. ఎందుకు అడుగుతున్నావ్?

Seenu: కొంచెం ఈ project చూడు. పాపం వీళ్ళు Adam గారు, నానా కష్టపడుతున్నారు. urgent గా finish చేయాలి. ఈ రోజే deadline.

Sekhar: Ohh! let me see. What is this sir?

(Adam tries to explain.)

Oh! almost ఇలాంటి ~~[illegible]~~ వర్కే నేను చేశాను. just 1min, i will send u my work, just copy and paste most of it, and you can finish the remaining work in 1hr.

Adam : Really! Chala thanks Sir. [illegible]
ఇప్పుడు, ప్రాణం పోయినట్లు ఉండేది.

Sekhar : (వెంటనే చేసేసి Adam కి directions ఇస్తాడు).
Ok. Sir. done. సరే సీత, నాకు late అవుతుంది, రేపు కలుద్దాం.

సీత : ~~Chala~~ చాలా thanks sekhar. just టైం కి వచ్చి మా ఇద్దర్ని [illegible]
[illegible]న్నారు.

Sekhar : సరే నా సీత వెళ్తాను. అరె మర్చిపోయాను, ~~Ok bye bye guys see u later~~. Oh! ఈ రోజు, ఉదయం నా friend
3-4 telugu calendars ఇచ్చాడు. [illegible]
Ok. Bye. Bye guys. ~~see u later~~ catch u later.

~~Adhavan~~
సీత : Thank you Sekhar. Bye.

Adam : Bye Sekhar గారు. Thank you. Thank you very much.

(Manager Mishra ప్రవేశం)

Mishra : ~~Karan~~ What happened Adam? Have you completed it?

Adam : Yes, Mishra. I just sent it to the testing team.

Mishra : Really?

Adam : Yes. Actually I almost completed it, ~~but~~ and only ~~few~~ some patch up work was pending. So I couldn't deliver it. You know, until I do it perfectly I won't deliver the things. Now everything is fine and finished.

Mishra : Oh! good. Anyway don't repeat this again. Have a good day.

Adam : You too. Bye

Adam: అయిపోయా.. లేక లేక ఉద్యోగం వచ్చిందనుకుంటే.. ఈ నా jobకూడా పోయేట్టుంది ఇంక..

చిత్ర: లేవండి Adam గారు.., ఇవ్వాళ treat ఇవ్వాలి!!

Adam: మీకు చాలా thanks ~~Sreen~~ శీను. ~~luckకీగా~~ శ్రీకాంత్ రావటం వల్ల problem solve అయింది. నిజంగా తన timeకి రావటం, చాలా luck.

శీను: చూడు Adam ఇంకా నీకర్థం కాలేదా! అది just luck కాదు. ఇదంతా బాబా అనుగ్రహం తప్ప మరొకటి కాదు. మనస్ఫూర్తిగా పిలిచిన పలికే దైవం సాయిబాబా అని చెప్పటానికి మనకి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి. నువ్వు బాబాను ప్రార్థించగానే, పరిస్థితులు ఎలా మారి, ఎంత సహజంగా నీ problem solve అయిందో చూశావా. నాకు, నా photoకు భేదం లేదు, అని ఎన్నో లీలల ద్వారా తెలియచేశారు బాబా. ~~ఈ~~ ఉదయం తలచిన వెంటనే, ఇదిగో ఈ calender రూపంలో తమ సన్నిధిని మనకు ప్రసాదించారు బాబా.

ఒక్కసారి నిన్ను నువ్వు పరిశీలించి చూడు. అసలు నీకు ఈ సమస్య రావటానికి కారణం ఏంటో అని. తోటి పనివారిని నిందించటం, అనవసరంగా తగువు పెట్టుకోవటం, నీ పని నువ్వు సక్రమంగా చేయకపోవటం, అవసరం లేకపోయినా project manager చుట్టూ తిరగటం, కాకా పట్టటం, ఇవన్నీ కూడా నువ్వు తెలిసో తెలియకో చేస్తున్న తప్పులు. అవివేకంతో వాడి వీడి కాళ్ళు, వాళ్ళ కాళ్ళు పట్టుకునే కంటే, సమర్థ సద్గురు శ్రీ సాయి బాబా కాళ్ళు పట్టుకోవటం ఎంత వివేకవంతమైనదో ఇప్పటికైనా తెలుసుకున్నావా. నీలో మార్పు తేవటానికే కాబోలు బాబా నీకు ఈ అనుభవాన్ని ప్రసాదించారు.

ఒక్కసారి ఆలోచించి చూడు. నీకు సమస్య రాగానే ఎంత

విలవిల లాడిపోయాను. బాబాని వేడిన తరువాత ఆ సమస్య ఎంత సునాయాసంగా, సహజంగా solve అయిందో. అసలు ఆ time కి ramesh తన friend ని కలవటం, తన దగ్గర help చేయటం, వచ్చాను కదా అని నన్ను కలుద్దామను కోవటం, నువ్వు చెయ్యాల్సిన పని, తను already చేసి వుండటం, ఇదంతా అసలు అంత చక్కగా బాబా ఎలా సమకూర్చారు అని నాకు ఆశ్చర్యం, ఆనందం కలుగట్లేదా. Final గా, ఇది నేనే చేశాను అని చెప్పగలిగా అన్నట్లు, బాబానే మన దగ్గరకు ~~calendar~~ photo రూపంలో వచ్చారు.

Adam: నిజం శీను. నువ్వు చెప్పింది అక్షరాలా నిజం. You are absolutely right. ఈ రోజు నా పనిని నేను శ్రద్ధతో చేసుకోవటమే కాదు, నా జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి సదా సాయి పాదాలను అంటిపెట్టుకుంటాను, సాయిపథంలో పయనింప చేయమని మనసారా ప్రార్థిస్తాను. నిజంగా ఈ రోజు నాకు నిజమైన ఉగాది! అందరికీ కొత్త సంవత్సరమే మొదలైతే, నాకు కొత్త ఆనందమయ జీవితాన్ని ప్రసాదించారు బాబా.

నిత్యం: నీతో పాటు మేము అదృష్టవంతులం Adam. బాబా లీలను ప్రత్యక్షంగా చూసే అదృష్టం కలిగింది. బాబాను పిలిస్తే పలుకుతాడని, తలిస్తే దర్శన మిస్తాడని, అర్థమైంది.

సత్యం: మాలో కూడా jobs పోతుందేమో, పోతే ఎలాగ, అన్న fear పోయింది. Baba నిదర్శనా పూర్వకంగా చూపించిన తరువాత కూడా ఇంక భయమెందుకు? Its true! Its fact! Why fear, Baba is here!

నిత్యం: చింత ఏల మనకు సాయి చెంత నుండ వరకు
ఈ సత్యం తెలిసిన మనకు, ఈ రోజు నిజంగా ఉగాది పండుగ,
ఏరోజైతే అయ్యేదది క్రొత్త పండగ!!